

చిలిపిచెడ్: సోమక్కపేట నుంచి నర్సాపూర్‌కు బైక్ ర్యాలీతో వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



కొల్చారం: కిష్టాపూర్ నుంచి మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# కేటీఆర్ రోడ్ షోకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

● బైక్ ర్యాలీలు, డీసీఎంల్లో భారీగా వెళ్లిన నాయకులు కార్యకర్తలు

కొల్చారం/చిలిపిచెడ్/నర్సాపూర్, నవంబర్ 26: నర్సాపూర్‌లో ఆదివారం నిర్వహించిన మంత్రి కేటీఆర్ రోడ్ షోకు కొల్చారం మండల వ్యాప్తంగా పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు మోటార్ సైకిళ్లు, డీసీఎంల్లో తరలివెళ్లారు. కొల్చారం నుంచి సర్పంచ్ కరెంటు ఉమ, ఎంపీటీసీ పల్వంచ అరుణ, బీఆర్ఎస్ నాయకుడు ముత్యం ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. తుక్కాపూర్ నుంచి సర్పంచ్ మాధవీశ్రీశైలం, ఆత్మ డైరెక్టర్ దొడ్ల ఆంజనేయులు, కోనాపూర్ నుంచి మండల బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు సంతోశ్‌రావు, మాజీ సర్పంచ్ మల్లేశం, చిన్నాఘన్‌పూర్ నుంచి సీడీసీ మాజీ డైరెక్టర్ నరేందర్ రెడ్డి, బాగారెడ్డి, పిల్లెల రాజాగౌడ్, సోమ నర్సింహులు, అంసాన్‌పల్లిలో సర్పంచ్ మన్నె శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ మన్నె రాములు, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎనగండ్ల నుంచి ఎంపీపీ మంజుల, సర్పంచ్ వీరారెడ్డి, పైతర నుంచి రవితేజరెడ్డి, సర్పంచ్ సంతోష, ఎంపీటీసీ ఎల్లయ్య, కిష్టాపూర్‌నుంచి సర్పంచ గోదావరి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రవి, నాయకులు నాగరాజు, అప్పాజిపల్లి నుంచి సర్పంచ్ చలం ఝాన్సీరాణి యాదగిరి, మండల గౌడ సంఘం అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, ఏటిగడ్డ మాందాపూర్ నుంచి సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు.

☛ నర్సాపూర్ పట్టణంలో నిర్వహించిన రాష్ట్ర మంత్రి కేటీఆర్ రోడ్ షో, సభకు చిలిపిచెడ్ మండలం నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. మండలంలోని అజ్జమర్రి, చిలిపిచెడ్, చండూర్, సోమక్కపేట, చిట్కుల్ ఆయా గ్రామాల్లో పెద్ద ఎత్తున్న బైక్ ర్యాలీతో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

☛ నర్సాపూర్ మున్సిపాలిటీతోపాటు మండలంలోని ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో మంత్రి కేటీఆర్ పాల్గొన్న రోడ్ షోకు తరలివెళ్లారు. నర్సాపూర్ మండలంలోని ఆయా గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో రోడ్ షోకి తరలివచ్చారు. కార్యక్రమంలో ముఖ్యనాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



నర్సాపూర్: బ్రాహ్మణపల్లి గ్రామం నుంచి మంత్రి కేటీఆర్ రోడ్ షోకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



కొల్చారం: తుక్కాపూర్ నుంచి నర్సాపూర్‌కు బైక్ ర్యాలీతో వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



నర్సాపూర్ : రెడ్డిపల్లి గ్రామం నుంచి మంత్రి కేటీఆర్ రోడ్ షోకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన పోతంశెట్‌పల్లి యువకులు

## బీఆర్ఎస్‌లో చేరిన పోతంశెట్‌పల్లి యువత

కొల్చారం/చిలిపిచెడ్, నవబంర్26: ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసల జాతర కొనసాగుతున్నది. ఆదివారం పోతంశెట్‌పల్లి గ్రామానికి చెందిన 80 మంది యువకులు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ గడ్డమీది నాగరాణి నర్సింహులు, ఎంపీటీసీ సాయిని భాగ్యలక్ష్మి సిద్ధిరాములు, మాజీ ఎంపీటీసీ కొమ్ముల యాదాగౌడ్, మాజీ సర్పంచ్ చిట్యాల యాదయ్య, నాయకులు వెంకట్‌గౌడ్, సంతోశ్‌రావు, గౌరీశంకర్, రాజేశ్, పోచయ్య, దుర్గేశ్, సురేశ్‌గౌడ్, భవానీప్రసాద్, అంజయ్య, నీరజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

☛ చిలిపిచెడ్ బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు గడ్డం నరేందర్‌రెడ్డి, చండూర్ ఉప సర్పంచ్ రాజ్‌కుమార్ సమక్షంలో చిలిపిచెడ్ మండలంలోని చండూర్‌కు చెందిన ఇద్దరు యువకులు కిచ్చన్నపల్లి రమేశ్, మధు బీజేపీ నుంచి బీఆర్ఎస్ పార్టీ చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జయరాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, నరేశ్‌పంతులు తదితరులు పాల్గొన్నారు.



చిలిపిచెడ్ : ఉప సర్పంచ్, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన చండూర్ బీజేపీ యువకులు

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లే..

కొల్చారం/చిలిపిచెడ్, నవంబర్ 26: కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కటిక చీకట్లే దిక్కవుతాయని బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కృష్ణాగౌడ్, ముత్యం ప్రవీణ్‌కుమార్, రాజాగౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కొల్చారంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. గడపగడపకూ తిరుగుతూ కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో గ్రామ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ గ్యాస్ కృష్ణ, ఉపసర్పంచ్ నింగోల్ల చెన్నయ్య, మాజీ ఉప సర్పంచులు ఎండుగుల కృష్ణ, చిన్నరాములు, సోహెల్, గ్రామ యువత అధ్యక్షుడు శ్రీధర్, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కొల్చారంలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



చిట్కుల్‌లో తాతలు కారును గుర్తు పెట్టుకోవాలంటూ ప్రచారం చేస్తున్న యువకులు, వార్డు సభ్యులు

**తాతలు కారును గుర్తు పెట్టుకోవాలె..**

☛ చిలిపిచెడ్ మండలంలోని చిట్కుల్‌లో నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ యువకులు, నాయకులు ఆదివారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ గ్రామ వార్డు సభ్యుడు పోచయ్య, షఫీయొద్దీన్, రవిగౌడ్ గ్రామంలో ఉన్న వృద్ధుల వద్దకు వెళ్లి ఈవీఎం పై ఉన్న కారు గుర్తు చూపించి తాతలు 30 తారీఖు (గురువారం) ఓటేయాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ ప్రచారం చేశారు.

## సీ-విజిల్‌ను వినియోగించుకోవాలి

రామాయంపేట, నవంబర్ 26: రాబోయే ఎన్నికల్లో ఎలాంటి అక్రమాలు జరిగినా గ్రామీణ ప్రాంత వాసులు సీ-విజిల్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఐఆర్ఎస్ అధికారి సంజయ్‌కుమార్ తెలిపారు. ఆదివారం రామాయంపేటకు విచ్చేసిన ఆయన కోమటిపల్లి, రామాయంపేట జాతీయ రహదారిపై ఉన్న చెక్‌పోస్టును సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం మండలంలోని డి.ధర్మారం, తొనిగండ్ల గ్రామాలను సందర్శించి గ్రామస్తులకు సీ విజిల్‌పై అవగాహన కల్పించారు. గ్రామంలో పోలింగ్ సమయంలో ఏమైనా అవాంతరాలు జరిగితే 1950 సీ విజిల్‌కు ఫోన్ చేయాలని, ఎలాంటి భయబ్రాంతులకు గురికాకుం డా స్వేచ్ఛగా ఓటు వేయాలని సూచించారు.



డి.ధర్మారంలో గ్రామస్తులకు సూచనలిస్తున్న ఐఆర్ఎస్ అధికారి సంజయ్‌కుమార్



ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌తో మెదక్ కరాటే విద్యార్థులు

## జాతీయస్థాయిలో మెదక్ విద్యార్థుల ప్రతిభ

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 26: హైదరాబాద్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో బషీడో కరాటే ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన 'జాతీయస్థాయి కరాటే అండ్ కుంగుఫూ' పోటీల్లో మెదక్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో తొమ్మిది బంగారు, తొమ్మిది రజత పతకాలతో ఓవరాల్ కరాటే ఛాంపియన్‌లుగా నిలిచారని 'రెంజుకీ షోటోకాన్ కరాటే' అధ్యక్షుడు నగేశ్ తెలిపారు. ఈ పోటీలకు తెలంగాణతో పాటు తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి సుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కరాటే మాస్టర్లు దినకర్ తదితరులు అభినందించారు.



ఎంపికైన విద్యార్థులతో జిల్లా క్రీడల అధికారి నాగరాజు

## రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు ఆరుగురు

రామాయంపేట, నవంబర్ 26: రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రం నుంచి ఆరుగురు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా క్రీడల అధికారి నాగరాజు, రామాయంపేట కోచ్ జాతీయ సైక్లింగ్ అవార్డు గ్రహీత దండు యాదగిరి తెలిపారు. ఆదివారం రామాయంపేటలో అండర్-14, అండర్-17 ఎంపికైన క్రీడాకారులతో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 24న ఉమ్మడి జిల్లా హుస్నాబాద్‌లోని మండల కేంద్రంలో జరిగిన సైక్లింగ్ పోటీల్లో పాల్గొన్న రామాయంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆరుగురు రాష్ట్రస్థాయికి సైక్లింగ్ పోటీలకు ఎంపికయ్యారని, త్వరలోనే జరిగే రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.



యశ్వంత్‌అంబేద్కర్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న హనుమంతు

## ఉత్తమ సేవా న్యాయవాదిగా హనుమంతు

శివ్వంపేట, నవంబర్ 26: శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన న్యాయవాది వజ్జ హనుమంతు 'సామాజిక సేవ ఉత్తమ న్యాయవాది'గా అవార్డు అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనవడు భీంరావు యశ్వంత్ అంబేద్కర్ చేతులమీదుగా వజ్జ హనుమంతు ఉత్తమ న్యాయవాది అవార్డు అందుకున్నారు. అవార్డు రావడం గర్వంగా ఉందని, నేటి సమాజంలో ప్రతి ఒక్కరిలో సేవా థృక్పదం ఉండాలని హనుమంతు అన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

రామాయంపేట, నవంబర్ 26: రామాయంపేట పట్టణంలో 74వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని దళిత బహుజన సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో మెదక్ చౌరస్తాలో స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాజ్యాంగ ప్రతులను యువజన సంఘాల నాయకులకు అందజేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కంకర వెంకటేశ్, నరేందర్, ఒద్ది స్వామి, బైరం కుమార్, కుందెన అశోక్, గడ్డి సురేందర్, శ్యాంసుందర్, నాగరాజు, ప్రశాంత్, రవి, గిరి పాల్గొన్నారు.